క్లుప్తంగా

చలివేంద్రం ప్రారంభం



ప్రభుత్వాసుపత్రి సమీపంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన మహిళలు

జంగారెడ్డిగూడెం: స్థానిక ఏరియా ఆసుపత్రి సమీపంలో మెట్ట ప్రాంత కాపు మహిళ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. వేసవిలో బాటసారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని మహిళలు తెలిపారు.

ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే బాలరాజు



మసీదులో ముస్లింలతో కలిసి ప్రార్థన చేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు

బుట్టాయగూడెం: మండల కేంద్రమైన బుట్టాయగూడెంలో ఖాలిద్ ఫహద్ మజీద్‌లో బుధవారం రాత్రి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పాల్గొన్నారు. మసీదులో ముస్లింలతో కలిసి ప్రార్థన చేశారు. ముస్లింలకు రంజాన్ మాస శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు షేక్ ఇమాం సాహెబ్, షేక్ బాజీ, షేక్ ఏపీ బాజీ, వైఎస్సార్ సీపీ నాయకులు అల్లూరి రత్నాజీరావు, ఆరేటి సత్యనారాయణ, గగ్గులోతు మోహన్‌రావు, ఎంపీపీ సుంకర వెంకట రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు రూ.లక్ష విరాళం



శ్రీహరి నారాయణకు విరాళం బాండ్ పత్రం అందిస్తున్న గిరిజారాణి

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్టుకు పెదపాడుకు చెందిన గారపాటి శ్రీహరి నారాయణ బుధవారం రూ.1,00,116 విరాళంగా అందజేశారు. తొలుత ఆయన కుటుంబ సమేతంగా స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. దాతకు ఆలయ సూపరింటెండెంట్ గిరిజారాణి విరాళం బాండ్ పత్రాన్ని అందించారు.

చెక్‌పోస్ట్ వద్ద నగదు స్వాధీనం



జంగారెడ్డిగూడెం జాతీయ ప్రధాన రహదారిపై తనిఖీ చేస్తున్న ఎస్ఎస్‌టీ బృందం

జంగారెడ్డిగూడెం: ఎన్నికల తనిఖీల్లో భాగంగా జంగారెడ్డిగూడెం జాతీయ ప్రధాన రహదారిపై ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద ఎస్ఎస్‌టీ బృందం బుధవారం తనిఖీలు నిర్వహించింది. వేలేరుపాడు నుంచి జంగారెడ్డిగూడెం వైపు వస్తున్న కారును తనిఖీ చేయగా, డాష్‌బోర్డులో రూ.90 వేలు నగదు గుర్తించి, సీజ్ చేశామని ఎస్ఎస్‌టీ ఇన్‌చార్జి పి.బ్యూలా తెలిపారు. కారులో ఉన్న వ్యక్తులు ఆధారాలు చూపకపోవడంతో నగదును ఏఆర్‌ఓ కె.స్లీవజోజికి అందజేశామన్నారు. నగదు ఏలూరు ట్రెజరీ కార్యాలయానికి తరలించారని చెప్పారు. తనిఖీల్లో కానిస్టేబుల్ మోషే, రమణ, ఏఆర్ కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

కళాకారులను ఆదుకోవాలి

టి.నరసాపురం: వృద్ధ కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ఏపీ ప్రజానాట్యమండలి సబ్ కమిటీ కన్వీనర్ టీవీఎస్ రాజు, సీనియర్ బుర్రకథ కళాకారుడు వీరమల్ల సత్యనారాయణలు డిమాండ్ చేశారు. మండలంలోని తిరుమలదేవిపేట గ్రామంలో వృద్ధ కళాకారుడు తోట వెంకట్రావును బుధవారం పరామర్శించారు. కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ కన్వీనర్ శెట్టి నాగబాలాజీ పాల్గొన్నారు.

నూకాలమ్మవారికి ముక్కుపుడక సమర్పణ



ముక్కుపుడకను ఈఓ సన్యాసిరావుకు అందిస్తున్న భక్తుడు శివశంకర్

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక కొత్తపేటలోని నూకాలమ్మవారి ఆలయంలో అమ్మవారికి కొత్తపేటకు చెందిన మంతెన శివశంకర్ అనే భక్తుడు రూ.1,10,070 విలువ చేసే 17.770 గ్రాముల బంగారంతో ఆకుపచ్చరాయి పొదిగిన ముక్కుపుడకను సమర్పించారు. ఈ మేరకు ఆలయ కార్యనిర్వహణాధికారి నాగం సన్యాసిరావు పేర్కొన్నారు.

జగన్ హయాంలోనే ప్రజా సంక్షేమం

ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు సునీల్‌కుమార్, విజయరాజు



చింతలపూడి : ప్రగడవరంలో ప్రజలకు అభివాదం చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు సునీల్ కుమార్ యాదవ్, కంభం విజయరాజు



చింతలపూడి : వెలగలపల్లి గ్రామంలో సీతా రామాంజనేయస్వామి గుడిలో దర్శనం చేసుకుంటున్న ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు

చింతలపూడి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందుతున్నాయని, ఆయన రుణం తీర్చుకునేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కె.సునీల్ కుమార్ యాదవ్, కంభం విజయరాజులు విజ్ఞప్తి చేశారు. బుధవారం చింతలపూడి మండలం ప్రగడవరం పంచాయతీలో వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత వెలగలపల్లి గ్రామంలో సీతా రామాంజనేయస్వామి గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలో ఓటర్లను కలుసుకుని ఓట్లు అభ్యర్థించారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. సాగు, తాగునీటి సమస్యల పరిష్కారానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని అన్నార. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి, జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపాల్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి పెరికే వరప్రసాద్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గోలి శరత్‌రెడ్డి, లిడ్‌క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, సర్పంచ్ టి.భూపతి, ఉప సర్పంచ్ ఎస్ రమేష్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అడుగడుగునా బ్రహ్మరథం

చింతలపూడి: ఎన్నికల ప్రచారానికి వచ్చిన ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కంభం విజయరాజులకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. చింతలపూడి మండలం శెట్టివారిగూడెం, నామవరం, సుబ్బారాయుడుగూడెం గ్రామాల్లో బుధవారం వారు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తమకు ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. నామవరంలో మాజీ సర్పంచ్ యర్రంశెట్టి రామకృష్ణారావు (రేము) ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థులకు మహిళలు హారతులు పట్టి పువ్వులు చల్లి స్వాగతం పలిచారు. కార్యకర్తలు మోటారు సైకిల్ ర్యాలీ నిర్వహించి బాణసంచా కాల్చారు. జగన్ జిందాబాద్ అన్న నినాదాలతో గ్రామాలు, వీధులన్నీ హోరెత్తాయి. కార్యక్రమంలో ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్, ఏఎంసీ చైర్‌పర్సన్ జగ్గవరపు జానకిరెడ్డి, జెడ్పీటీసీ ఎం నీరజా సుధాకర్, ఎంపీపీ బి.రాంబాబు నాయక్, గోరుముచ్చు గోపాల్ యాదవ్, వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గంధం చంటి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ జ్ఞానారెడ్డి, పట్టణ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, ఏఎంసీ మాజీ చైర్మన్లు బొడ్డు వెంకటేశ్వరరావు, సర్పంచ్‌లు చేపూరి సాయికుమారి, తాండ్ర రామకృష్ణారావు, ఆర్‌వీ రామారావు, కె.శివరామకృష్ణ, వై.రామకృష్ణారావు, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కె.నేష్ రెడ్డి, మండల బూత్ కన్వీనర్ ఎస్ భరత్‌రెడ్డి, పట్టణ బూత్ కన్వీనర్ వెంపా కృష్ణ, బి.చెంచమ రాజు, చేపూరి ఖాదర్‌బాబు, శెట్టిపల్లి మోహన్‌బాబు, జి.రాజేష్ నాయుడు, ఎం ఇమ్మానియేలు, ఎస్ కాంతారావు, టి.రాజు, రామరాజు నాయక్, ఎం రాంబాబు, ఎం దిలీప్, ఎం దుర్గారావు, కలకొండ రామారావు, శెట్టిపల్లి ప్రసన్న కుమార్, బోడ బాలు, కార్యకర్తలు రోడ్‌షోలో పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధికే ఓటు వేయండి

జంగారెడ్డిగూడెం: సంక్షేమం అభివృద్ధికే ఓటు వేయాలని జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్‌సర్పన్ బత్తిన లక్ష్మి, పోలవరం నియోజకవర్గ పరిశీలకులు జెట్టి గురునాథరావు అన్నారు. జంగారెడ్డిగూడెం 25, 2వ వార్డుల్లో బుధవారం పట్టణ అధ్యక్షుడు చిటికెల అచ్యుత రామయ్య అధ్యక్షతన నాయకులు, కార్యకర్తలు గడపగడపకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సీసీ రోడ్లు, డ్రెయినేజీల నిర్మాణం, సీఎం జగన్ సంక్షేమ పాలనను గురించి వివరించారు. ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా బత్తిన లక్ష్మి మాట్లాడుతూ ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన, ప్రజా సంక్షేమాన్ని చూస్తూనే అభివృద్ధిని పరుగులు పెట్టించిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డిదన్నారు. నేడు ప్రతిపక్షాలు ఏకమై జగన్‌మోహన్‌రెడ్డిపై దుర్మార్గంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రచారంలో జెడ్పీటీసీ, ఏలూరు జిల్లా ప్రచార కమిటీ కన్వీనర్ పోల్నాటి బాబ్జి, పార్టీ నాయకులు మండవల్లి విజయ సారథి (సోంబాబు), వైస్ చైర్మన్ ముప్పిడి వీరాంజనేయులు, మేడవరపు విద్యాసాగర్, ఏలూరు జిల్లా జేసీఎస్ కన్వీనర్ చింత అనిల్ కుమార్, మాజీ జెడ్పీటీసీ ముప్పిడి శ్రీను, రాష్ట్ర మహిళా కార్యదర్శి కాసర తులసిరెడ్డి, షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ అక్బర్, పార్టీ ఏలూరు కార్యవర్గ సభ్యులు గెద్దాడ శ్రీను, కౌన్సిలర్లు నేకురి కిషోర్, తడికమల్ల మురళి, కనుమూరి లావణ్య, ఎల్ వెంకటేశ్వరరావు, దొంతు మాధవ, సంకు సురేష్, ముప్పాని రమణ, మానవతా మూర్తి, కోఆప్షన్ వెంప ఐజి, గోకుల పారిజాతగిరి చైర్మన్ గూడపాటి రాధాకృష్ణ, నాయకులు బత్తిన చిన్న, వందనపు వెంకటేశ్వరరావు, చలమాల శ్రీనివాసరావు, నాగేంద్ర, యూత్ అధ్యక్షుడు కాసర్ బన్నీరెడ్డి, ఏరియా హాస్పిటల్ డైరెక్టర్ భావన ఋషి, చిప్పాడ వెంకన్న, కాటం ప్రసాద్, కాటన్ డేవిడ్, షేక్ అమీర్, మహమ్మద్ షబీర్, సోమేశ్వరరావు, గుబ్బల అబ్బాస్, గగ్గల కిరణ్, కె.ప్రకాష్, శ్యామ్, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



చింతలపూడి : నామవరంలో ప్రజలకు అభివాదం చేస్తున్న అభ్యర్థులు సునీల్ కుమార్ యాదవ్, కంభం విజయరాజు



చింతలపూడి : సుబ్బారాయుడుగూడెంలో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రచారానికి చేతులపై మోసుకొస్తున్న కార్యకర్తలు



జంగారెడ్డిగూడెం : పట్టణంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



జంగారెడ్డిగూడెం : ఇస్త్రీ చేస్తూ ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌సర్పన్ బత్తిన లక్ష్మి

జగనన్నను మళ్లీ గెలిపిద్దాం



గుబ్బసమామిడిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు, అభ్యర్థి రాజ్యలక్ష్మి

బుట్టాయగూడెం: రాష్ట్ర ముఖ్యమంత్రిగా జగనన్నను మళ్లీ గెలిపించుకుందాం, సంక్షేమాన్ని సాధించుకుందాం అని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. బుట్టాయగూడెం మండలం గుబ్బసమామిడి, గుర్రప్పగూడెం, రంగాపురం, జోడేబోడిగూడెంలో బుధవారం గడపగడపకుఎన్నికల ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలరాజుతోపాటు అభ్యర్థి రాజ్యలక్ష్మిలు మాట్లాడుతూ చంద్రబాబు బూటకపు హామీలను నమ్మి మోసపోవద్దని ప్రజలకు సూచించారు. చంద్రబాబు గత ఎన్నికల్లో 600 హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని గుర్తుచేశారు. మళ్లీ కుట్రపూరిత రాజకీయలతో అబద్ధపు హామీలతో మోసం చేసేందుకు రాబోతున్నారని హెచ్చరించారు. వైఎస్సార్ సీపీ పాలనతో రాష్ట్రంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందన్నారు. సంక్షేమ పథకాలు తిరిగి కొన సాగాలంటే త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వైఎస్సార్ సీపీకి ప్రజలు అండగా ఉండాలని అభ్యర్థించారు. వైఎస్సార్ సీపీ పోలవరం అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి, ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ అఖండ విజయంతో గెలిపించాలని కోరారు. పార్టీ శ్రేణులంతా అభ్యర్థుల గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేసిన వారందరికీ సముచిత స్థానం ఉంటుందని చెప్పారు. కుల, మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సీఎం జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత వివరించి పార్టీ గెలుపుకు కృషి చేద్దామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ అల్లూరి రత్నాజీరావు, జెడ్పీటీసీ మొడియం రామతులసి, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి సయ్యద్ బాజీ, సర్పంచ్ తెల్లం రాముడు, వైస్ ఎంపీపీ గగ్గులోతు మోహన్‌రావు, నాయకులు తెల్లం దుర్గారావు, సోడెం సుధాకర్, కుంజా ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

13న ధర్మాజీగూడెంలో అభ్యర్థుల ప్రచారం



ధర్మాజీగూడెంలో సమావేశమైన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

లింగపాలెం: ధర్మాజీగూడెంలో ఈనెల 13వ తేదీన వైఎస్సార్ సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు కారుమూరి సునీల్ కుమార్ యాదవ్, కంభం విజయరాజుల ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్టు వైఎస్సార్ సీపీ నాయకులు తెలిపారు. ఈ మేరకు బుధవారం ధర్మాజీగూడెంలో వైఎస్సార్ సీపీ నేత మందలపు రాఘవరావు నివాసంలో సమావేశం నిర్వహించారు. శనివారం ఉదయం 7 గంటలకు పడమట రామాలయం నుంచి ఎన్నికల ప్రచారం ప్రారంభమై రాత్రి 9 గంటలకు కాటమరెడ్డిపల్లిలో ముగుస్తుందని నాయకులు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలంతా పాల్గొని ప్రచారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ధర్మాజీగూడెం సొసైటీ అధ్యక్షుడు ఉప్పలపాటి వరప్రసాద్, స్టేట్ లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగా సందీప్, వైస్ ఎంపీపీ మట్టా సురేష్, పార్టీ గ్రామ అధ్యక్షుడు మేకల రాజు, నాయకులు మోరంపూడి జగన్, కొత్తూరు రమేష్, మండల బూత్ కమిటీ కన్వీనర్ ఉప్పలపాటి గోపి, పార్టీ జిల్లా ఎస్సీసెల్ సెక్రటరీ నూతల పాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం



నోడల్ అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న ఆర్వో అద్దయ్య

జంగారెడ్డిగూడెం: ఓటర్లు ప్రశాంతంగా ఓటును వినియోగించుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని చింతలపూడి నియోజకవర్గ ఎన్నికల అధికారి కె.అద్దయ్య అన్నారు. బుధవారం జంగారెడ్డిగూడెం ఆర్డీఓ కార్యాలయంలో ఎన్నికల ఏర్పాట్లపై నోడల్ అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ నెల 18 నుంచి నామినేషన్‌లు స్వీకరణ నుంచి ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకూ తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు ఈ నెల 13 లేదా 14న అందుతాయని, వాటిని చింతలపూడి మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లో స్టోర్ చేసుకుని, డిస్ట్రిబ్యూషన్ పూర్తయ్యే వరకు సెక్యూరిటీ ఏర్పాటు చేశామని ఆర్‌ఓ తెలిపారు. స్ట్రాంగ్‌రూమ్ వద్ద సీసీ కెమేరాలు ఇన్‌స్టాల్ చేశామన్నారు. సమావేశంలో ఏఆర్‌ఓలు పీవీవీ గోపాలకృష్ణ, కె.స్లీవజోజి, పీఎస్‌వీ ప్రసాద్, జేవీఆర్ రమేష్, మున్సిపల్ కమిషనర్ ఎస్ నరేంద్రకుమార్, బీజేఎస్‌పీ రాజు తదితరులు పాల్గొన్నారు.

గోమాతకు విశేష పూజ



నూకాలమ్మ ఆలయంలో గోపూజ చేస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: స్థానిక నూకాలమ్మవారి 60వ ఉగాది వార్షిక జాతర వేడుకల్లో భాగంగా బుధవారం ఆలయ కల్యాణ కళావేదిక వద్ద గోమాతకు శాస్త్రోక్తంగా పూజ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాష్టారు మాట్లాడుతూ ఆవు నుంచి వచ్చే పంచగవ్యాలు మానవ జన్మను పునీతం చేస్తాయని, ఈ భూమి మీద పుట్టిన జీవరాశులలో శ్వాస ద్వారా ప్రాణ వాయువును విడిచిపెట్టే ఏకైక ప్రాణి ఆవు మాత్రమే అని అన్నారు. ఆవులను పెంచి, వాటితో పాటు జీవిస్తే సర్వ రోగాలు మటుమాయం అవుతాయన్నారు. డాక్టర్ రాజాన మాట్లాడుతూ ఈ నెల 12న శుక్రవారం ఉదయం 12 గంటల నుంచి నిర్వహించే భారీ అన్న సమారాధనకు భక్తులంతా పాల్గొనాలని కోరారు. ఈ అన్న సమారాధనకు ముళ్లపూడి వీర రాఘవులు రూ.5,116లు, రొంగల నాగేశ్వరావు రూ.5,116, గాలి నూకరాజు రూ. 2,116, మూతిన వీర్రాజు రూ.5,116, పోలుపర్తి రాము రూ.5,116 అందజేసినట్టు చెప్పారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, శ్రీ నూకాంబిక సేవా బృందం సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులు, అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన అవసరం



కొయ్యలగూడెంలో ఓటు హక్కుపై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

కొయ్యలగూడెం: రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఐటీడీఏ పీఓ సూర్య తేజ పేర్కొన్నారు. బుధవారం కొయ్యలగూడెం పట్టణంలో రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమం, అనంతరం ర్యాలీ నిర్వహించారు. జాతీయ రహదారిపై మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా ఆర్‌ఓ సూర్యతేజ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రలోభాలకు లొంగకుండా విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి.అశోక్ కుమార్, తహసీల్దార్ కె.రాజ్యలక్ష్మి, డీఎస్పీ సురేష్‌కుమార్‌రెడ్డి, సీఐ మధుబాబు, ఎస్సై విష్ణువర్ధన్, ఆర్ఐ మణిదివ్య, రెవెన్యూ సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు ప్రారంభం

దెందులూరు : అన్ని గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ ప్రారంభమైందని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ షేక్ హబీబ్ బాషా అన్నారు. బుధవారం మండలంలోని కొవ్వలిలో పంటలకు నీటి సరఫరా పరిస్థితిని ఆయన పరిశీలించారు. సమీప గ్రామ రైతులను కలిసి తాగునీరు సరఫరా, రైతుల అవసరాలు, విద్యుత్ సరఫరా వివరాలు అడిగి తెలుసుకున్నారు. కొవ్వలి, దెందులూరు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం ఆరబెట్టుకున్న కళ్లాలను పరిశీలించారు. అనంతరం వరి కోతలు చేస్తున్న పొలాలకు వెళ్లి రైతులతో మాట్లాడారు. దెందులూరు మండలంలో 16 ధాన్యం కొనుగోళ్ల కేంద్రాల్లో సిబ్బందిని నియమించామని తెలిపారు.

'పార్కిన్‌సన్' దీర్ఘకాలిక వ్యాధి



కార్యక్రమలో పాల్గొన్న వైద్యులు, పునరావాస కేంద్రం సిబ్బంది

ఏలూరు (టూటౌన్): పార్కిన్‌సన్ అనేది దీర్ఘకాలిక వ్యాధి అని అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కీర్తి ప్రియాంక అన్నారు. జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో ప్రపంచ పార్కిన్‌సన్ డేను పురస్కరించుకుని బుధవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న డాక్టర్ కీర్తి ప్రియాంక మాట్లాడారు. మెదడులో హార్మోన్ లోపం వల్ల వచ్చే వ్యాధి పార్కిన్‌సన్ అన్నారు. మెదడులో డొపామైన్ హార్మోన్ అగడం వల్లే ప్రభావం మొదలవుతుందని, ఆకస్మికంగా మనిషి అవయవాలు పనిచేయకుండా మారే వ్యాధి పార్కిన్‌సన్ అని వివరించారు. హార్మోన్ నెమ్మదిస్తే కండరాల చురుకుతనం తగ్గడం, శరీరంలో వణుకు రావడం, నోరు బిగిసిపోవడం, చొంగ కార్చడం, శరీరం అదుపు తప్పడం వంటి లక్షణాలు ఉంటాయని తెలిపారు. జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం కోఆర్డినేటర్ డి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ వ్యాధి 40 సంవత్సరాలు పైబడిన వారికి, యువకుల్లో కూడా వ్యాపిస్తోంని చెప్పారు. మగవారిలోనే ఎక్కువగా వ్యాపిస్తోందన్నారు. దీన్ని మొదటి దశలో ఒక వైపు, రెండో దశలో రెండు వైపులా, మూడో దశలో నడక ఇబ్బంది, నాలుగో దశలో అసలు నడవలేని పరిస్థితి, ఐదో దశ పూర్తిగా మంచం మీద ఉండే పరిస్థితి అని అన్నారు. మొదటి, రెండో దశల్లోపు మందులతో నియంత్రించవచ్చని, ఆపై మూడు దశల్లో మందులు పనిచేయవని, ఆపరేషన్ చేస్తారని చెప్పారు. ఈ వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తగా సరైన ఆహారం, వ్యాయామం చేయాలని సూచించారు.

అంబేడ్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

కొయ్యలగూడెం: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ అంబేడ్కర్ సేవా సమితి ప్రధాన కార్యదర్శి టీఎస్ స్నేహన్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల నిర్వహణకు ఏప్రిల్ ఒకటో తేదీనే రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ కార్యదర్శి కె.హర్షవర్ధన్ పేరున ఆదేశాలు వెలువడ్డాయని తెలిపారు. ఈ వేడుకల నిర్వహణకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అడ్డురాదని, రాజకీయ అంశాలు ప్రస్తావనకు రాకూడదని పేర్కొన్నట్టు వివరించారు. ఈ ఆదేశాలు ప్రకారం ప్రతి జిల్లాలోనూ ప్రభుత్వ పరంగా నాయకుల జయంతి వేడుకలు నిర్వహించాలని తెలిపారు.

12న విద్యుత్ సరఫరాకు అంతరాయం

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం డివిజన్ పరిధిలోని ఆరు మండలాల్లోని 18 సబ్‌స్టేషన్లలో మరమ్మతుల కారణంగా ఈ నెల 12న శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ రాధాకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొయ్యలగూడెం, బోడిగూడెం, వేగవరం, తాడువాయి, చల్లవారిగూడెం, దర్భగూడెం, చీమలవారిగూడెం, జీలుగుమిల్లి, ఆడమిల్లి, తడికలపూడి, లక్కవరం, పేరంపేట, కేతవరం, రాజవరం, బండివారిగూడెం, రేచర్ల, సీతానగరం, పట్టాయిగూడెం గ్రామాల్లో ఉదయం 7 నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

నేడు మక్కినవారిగూడెంలో..

టి.నరసాపురం: వార్షిక మరమ్మతులు, చెట్ల కొమ్మల తొలగింపు నిమిత్తం గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ఈఈ పి.రాధాకృష్ణ తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు మక్కినవారిగూడెం సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

మహిళ అరెస్టు

టి.నరసాపురం: సారా విక్రయిస్తున్న మహిళను అరెస్టు చేసినట్టు ఎస్సై డి.దుర్గా మహేశ్వరరావు తెలిపారు. టి.నరసాపురం మండలం మెట్టగూడెంలో సారా అమ్ముతున్న మహిళ నుంచి 10 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకుని, ఆమెను రిమాండ్ నిమిత్తం చింతలపూడి కోర్టుకు తరలించామని పేర్కొన్నారు.